"ఈ కొత్త సంవత్సరాన్ని ముక్తి సంవత్సరంగా జరుపుకోండి, సఫలము చెయ్యండి సఫలతను పొందండి"

ఈ రోజు బాప్ దాదా నవ జీవితము కల శ్రేష్ఠ ఆత్మలకు, నవ యుగ రచయితలైన ఆత్మలకు కొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలను ఇస్తున్నారు. ప్రపంచము కొరకు కొత్త సంవత్సరము ఆరంభమవుతోంది, పిల్లలైన మీ మనసులో కొత్త యుగము గుర్తుకొస్తూ ఉంది. ఎలా అయితే కొత్త సంవత్సరము రేపు రానున్నదో అలా కొత్త యుగము కూడా రేపు రానున్నది. మా కొత్త యుగము వచ్చేస్తోంది అన్న స్మృతి కలుగుతోందా? ఎలా అయితే నేడు కొత్త సంవత్సరము సందర్భంగా మనుష్యాత్మల మనసులో సంతోషము ఉందో, అల్పకాలిక ఉత్సాహము ఉందో, అలా ఆత్మలైన మీకు కొత్త యుగము రానున్నది అని సదాకాలిక సంతోషము ఉంది. ఇది ఈ రోజు మరియు రేపటి విషయమే అన్నట్లు అనిపిస్తుంది. ఈ రోజు పాత యుగము ఉంది, రేపు కొత్త యుగము ఎదురుగా ఉంటుంది. డ్రామానుసారంగా ఇది ఈ రోజు మరియు రేపటి విషయమే అన్న స్పష్ట స్మృతి అనుభవమవుతుందా? లేక కేవలము కొత్త సంవత్సరాన్ని మాత్రమే జరుపుకోవటానికి వచ్చారా? కొత్త సంవత్సరము కొత్త యుగాన్ని గుర్తు తెప్పిస్తుంది. రేపు మేము ఎలా అవుతాము అన్న ఈ ఉల్లాస-ఉత్సాహాలు మనసులో ఉంటున్నాయా? మీ కొత్త శరీరము అనే డ్రెస్ మీ ముందుకు వస్తుందా? కొత్త యుగములో మీ కొత్త శరీరము ఎంత సుందరంగా ఉండేదో గుర్తుందా? అది ఎటువంటి యుగము, ఎటువంటి రాజ్యం ఉండేది, ప్రకృతి దాసిగా ఎలా ఉండేది, ఎంత సతోప్రధానంగా ఉండేది! ఆ రాజ్య అధికారీ స్థితి యొక్క స్మృతి స్పష్టంగా ఉందా? ఆ కొత్త ప్రపంచము ఎంత సుందరంగా ఉందో కనిపిస్తూ ఉందా? ఒక్క క్షణకాలంలో మీ రాజ్యాధికారాన్ని అనుభవము చెయ్యగలరా లేక చేస్తున్నారా? ఒక్క క్షణంలో నవ యుగములోకి వెళ్ళిపోండి. వెళ్ళటం వస్తుందా? ఎన్ని సార్లు ఈ రాజ్యాధికారాన్ని ప్రాప్తి చేసుకున్నారో గుర్తుందా? మీ రాజ్యం ఎంత ప్రియమైనదో అనుభవము చెయ్యండి! అది అతీతమైనది కూడా మరియు ప్రియమైనది కూడా. ఒక్క క్షణంలో మన రాజ్యం మరియు మన విశ్వ రాజ్యాధికారీ స్వరూపము స్మృతిలోకి రావాలి. వారు కొత్త సంవత్సరంలో ఒకరికొకరు అల్పకాలికమైన కానుకలను ఇచ్చుకుంటారు మరియు బాబా ఏమో నవ యుగపు విశ్వ రాజ్యాధికారాన్ని కానుకగా ఇస్తారు. ఈ అవినాశీ కానుక ఈ సమయములో బాబా ద్వారా మీ అందరికీ నిశ్చితమైన విధిగా లభిస్తుంది. ఈ విధిని ఎవ్వరూ తప్పించలేరు. ఇది అచంచలమైనది, అఖండమైనది. మరి ఇటువంటి కానుక లభించింది కదా? ఈ కానుకను జాగ్రత్తగా ఉంచుకోండి, దొంగలెవ్వరూ ఈ కానుకను తీసుకుపోకూడదు. అందరి దగ్గర డబుల్ లాక్ ఉంది కదా? ఈ రోజుల్లో సింగల్ లాక్ పని చెయ్యటం లేదు, డబుల్ లాక్ కావాలి. గోద్రేజ్ లాక్ కాదు, గాడ్ యొక్క లాక్ కావాలి. గాడ్ ఎటువంటి లాక్ ను ఇచ్చారంటే దానిని ఎవరూ విరగ్గొట్టలేరు. ఒకవేళ నిర్లక్ష్యులుగా అయ్యారంటే దొంగలు వచ్చేస్తారు. దొంగలు కూడా తెలివైనవారిగా ఉంటారు, ఈ రోజు వీరి లాక్ ఢీలాగా ఉంది అని వాళ్ళకు కూడా తెలిసిపోతుంది, అందుకే నిర్లక్ష్యులుగా అవ్వకండి.

ఈ కొత్త సంవత్సరంలో స్వయము కొరకు మరియు సేవ కొరకు ఏ కొత్త ప్లాన్ ను తయారుచేసారు? కాన్ఫరెన్సులు చెయ్యాలి, డైలాగ్ కార్యక్రమాలు చెయ్యాలి, ఇవైతే ఎలాగూ చేస్తూనే ఉన్నారు. కొత్త ప్లాన్ఏమి తయారుచేసారు? బాప్ దాదా ఈ కొత్త సంవత్సరంలో, దేశ-విదేశాలలోని వెరైటీ వర్గాల విశేష ఆత్మలతో కూడిన ఒక పుష్పగుచ్ఛాన్ని చూడాలని కోరుకుంటున్నారు. వర్గాల సేవనైతే చాలా చేసారు కదా, ఇప్పుడు ప్రతి వర్గం నుండి ఒక్కొక్క రత్నాన్ని తయారుచెయ్యండి, ఒక్క వర్గం కూడా మిస్ అవ్వకూడదు. ఎందుకని? ఇప్పుడు సమయము సమీపంగా వస్తూ ఉంది కనుక ఏ వర్గం వారూ మా వర్గము ఉండిపోయింది అని ఫిర్యాదు చెయ్యకూడదు. ఒక్కొక్క వర్గం నుండి క్వాలిటీవారు విశేషంగా ఒక్కొక్కరు ఉండాలి, వారు మైక్ లా పని చెయ్యాలి ఎందుకంటే సమయం సమీపంగా వచ్చే కొద్దీ అన్ని వర్గాల వారు, అన్ని ధర్మాల వారు, అందరి నోటి నుండి ఒకే ధ్వని వెలువడాలి - బాబా వచ్చేసారు, ఎందుకంటే ఈ సంగమయుగములోనే ధర్మ స్థాపక ఆత్మలందరిలోనూ మరియు అన్ని వర్గాలవారిలోనూ బీజము పడాలి. వారు తమలో ఎంతటి శక్తిని నింపుకుని తీసుకువెళ్తారంటే మళ్ళీ తమ-తమ సమయంలో ఆ వర్గాన్ని లేక ధర్మాన్ని ఆవిష్కరించేవారిగా అవుతారు. కనుక అన్ని బీజాలను మీరే తయారుచెయ్యాలి, వారు సమయము వచ్చినప్పుడు తమ-తమ డిపార్ట్మెంట్ కు నిమిత్తులుగా అవుతారు ఎందుకంటే బీజము బాబా మరియు బ్రాహ్మణ ఆత్మలైన మీరు కాండము, సర్వాత్మలూ బీజము మరియు కాండము ద్వారానే వెలువడుతారు. విదేశాలవారు కూడా మరియు ఈ దేశం వారు కూడా ఇటువంటి పుష్పగుచ్ఛాన్ని బాబా ముందుకు తీసుకురండి. ఒక్కొక్క శ్యాంపుల్ ను తీసుకురండి, శ్యాంపుల్ ద్వారా ఇతర అనేకులు స్వతహాగానే

తయారవుతారు. కానీ ఒక్కొక్కరూ శక్తిశాలి మైక్ గా అవ్వాలి, కనుక అటువంటి బీజము అనండి, ధర్మము అనండి లేక వర్గము అనండి లేక వెరైటీ పూలతో కూడిన పుష్పగుచ్చము అనండి, తయారవ్వాలి. ఒక్కరు కూడా మిస్ కాకూడదు. అప్పుడే విశ్వ కళ్యాణకారులు లేక సర్వాత్మల ఉద్ధరణకు నిమిత్త ఆత్మలుగా పిలువబడతారు. ఒక్క శాఖ కూడా తక్కువ కాకూడదు, అన్ని శాఖలూ ఉండాలి. మీ కొత్త యుగములో కొన్ని వర్గాలు ఉండవు, కానీ ఆ ఆత్మలలో కూడా ద్వాపరములోనైనా లేక కలియుగములోనైనా ఎవరైతే ఆవిష్కరణకు నిమిత్తమవుతారో, వారికి శక్తి మీ ద్వారానే లభించాలి. ఎలాగైతే ధర్మ పితలందరూ మీ ముందు బాబా జెండాను, ప్రత్యక్షతా జెండాను ఎగురవేయటంలో సహయోగులుగా అవుతారో, అలాగే అన్ని వర్గాల వారు కూడా ప్రత్యక్షతా జెండాని ఎగురవేయటంలో సహయోగులుగా అవుతారు, అందుకే సర్వుల సహయోగం ద్వారా సుఖమయ ప్రపంచ స్థాపన అని అంటారు. సహయోగులుగా అవుతున్నారు కానీ వారిలో నుండి ఇప్పుడు విశేష ఆత్మను సహయోగము ఇవ్వడంలో ముందుకు తీసుకువెళ్ళండి, నిమిత్తులుగా చెయ్యండి. వారిని నిమిత్తులుగా తయారుచేసే బీజాన్ని వెయ్యండి. ఏం చెయ్యాలో అర్థమైందా? విదేశాలలో కూడా ఇప్పుడు ఐ.పి.లు లేక వి.ఐ.పి.ల కనెక్షన్ అయితే సహజమయ్యింది కదా. కష్టం కాదు కదా? కష్టమా లేక సహజమా? కనుక మీరందరూ మళ్ళీ రాబోయే కొత్త సంవత్సరంలో వచ్చినప్పుడు బాప్ దాదా ఆ కొత్త సంవత్సరం యొక్క కానుకగా ఇటువంటి పుష్పగుచ్ఛాన్ని చూడాలని కోరుకుంటున్నారు. ఒక సంవత్సరం సమయము ఉంది, తక్కువేమీ లేదు. ఈ దేశం వారు కూడా చేస్తారా, విదేశాల వారు కూడా చేస్తారా? (హాజీ). తప్పకుండా చేస్తారు. ఇది జరిగే ఉంది అని చెప్పండి. కేవలం నిమిత్తులుగా అవ్వాలి. డబుల్ విదేశీయులు చెప్పండి? విదేశీయులందరూ చప్పట్లు కొట్టండి. అచ్ఛా, ఎవరు ముందుగా తయారుచేస్తారో చూస్తాము - దేశం వారా లేక విదేశాలవారా. మరియు ఎంత పెద్ద పుష్పగుచ్ఛాన్ని తయారుచేస్తారో చూస్తాము? సరేనా? నలువైపులా వింటున్నారు. ఈ దేశం వారు కూడా వింటున్నారు, విదేశాల వారు కూడా వింటున్నారు. ఇప్పుడు ఉల్లాసం వస్తూ ఉంది. ఇది చేస్తాము, అది చేస్తాము అని వారి మనసులలో ప్లాన్లు తయారవుతున్నాయి. అచ్ఛా, ఇది విశ్వ సేవ.

స్వయం కొరకు ఏం చేస్తారు? ఆ ప్లాన్ కూడా తయారవుతుంది కదా? ఎందుకంటే ఒకవేళ స్వ కల్యాణమునకు సంబంధించి శ్రేష్ఠ ప్లాన్ ను తయారుచేసుకోకపోతే విశ్వ సేవలో సకాష్ లభించదు, అందుకే బాప్ దాదా అందరి మనసులలో ఉన్న ఉల్లాస-ఉత్సాహాల గురించి తెలిసి ఏమంటున్నారంటే - ప్రతి ఉత్సవంలో పిల్లలు గోల్డెన్ జూబ్లీవారు కావచ్చు, డైమండ్ జూబ్లీవారు కావచ్చు, సిల్వర్ జూబ్లీవారు కావచ్చు లేక మరే జూబ్లీవారైనా కావచ్చు, అందరూ మనస్ఫూర్తిగా ఉల్లాస-ఉత్సాహాలతో తమ మనసులో బాబాతో ఈ ప్రతిజ్ఞను చేసారు - మేము బాబా సమానంగా అయ్యి చూపిస్తాము. అందరూ ఈ ప్రతిజ్ఞను చేసారు కదా? డబుల్ విదేశీయులు ప్రతిజ్ఞను చేసారా? (అందరూ చేతులు ఊపారు) అచ్ఛా, అభినందనలు. ప్రతిజ్ఞనైతే చాలా మధురంగా, చాలా మంచిగా, చాలా ప్రేమగా, చాలా శక్తిశాలిగా చేసారు. ఇప్పుడు కేవలం ఆ ప్రతిజ్ఞను నిలబెట్టుకుంటూ ఉండండి. ప్రతిజ్ఞ చేసేవారు ఆ సమయంలో చాలా ఉల్లాస-ఉత్సాహాలతో చేస్తారు, ధైర్యం కూడా చాలా బాగా ఉంచుతారు. మరి తర్వాత ఏమవుతుంది? ఒక్కోసారి మాయ ఎలుక రూపంలో వస్తుంది, ఒక్కోసారి పిల్లి రూపంలో వస్తుంది, పిల్లి ఏం చేస్తుంది? మ్యావ్-మ్యావ్ అంటుంది కదా. మరి పిల్లలు ఏం చేస్తారు? మై-మై-మై (నేను-నేను-నేను) అని అంటారు. కనుక ఇలా పిల్లిలా మ్యావ్-మ్యావ్ అనకండి. ఎలుక ఏం చేస్తుంది? ఎలుక తెలివి లేకుండా దేనిని పడితే దానిని తినేస్తుంది, కొరుకుతుంది. అలాగే మాయ కూడా పిల్లల ఖజానాలను కొరికి తినేస్తుంది. ఒక్కోసారి సింహం వస్తుంది. సింహం ఏం చేస్తుంది? నిర్భయులుగా ఉన్నవారిలో భయాన్ని పుట్టిస్తుంది. సర్వశక్తివంతులైన పిల్లలను నిరాశులుగా చేస్తుంది. ఇలా చెయ్యకండి, దానిని రానివ్వకండి, డబుల్ లాక్ వేసే ఉంచండి. ఈ సంవత్సరం దేనినీ రానివ్వకండి.

ఈ సంవత్సరాన్ని అన్ని విషయాల నుండి ముక్త సంవత్సరంగా జరుపుకోండి. ముక్తి సంవత్సరము. ఈ ముక్తి సంవత్సరాన్ని జరుపుకున్నప్పుడే ముక్తిధామములోకి వెళ్తారు. దీని కొరకు ఏం చేస్తారు? ఇది చాలా చిన్న విషయము, పెద్ద విషయమేమీ కాదు. బాప్ దాదా కేవలం ఒక చిన్న స్లోగన్ ను ఇస్తున్నారు - ''సఫలము చెయ్యండి, సఫలతను పొందండి.'' అర్థమైందా! సఫలము చెయ్యండి, సఫలతను పొందండి. ఏం సఫలం చెయ్యాలి? మీ వద్ద ఏదైతే ఉందో, మీ ప్రాపర్టీ ఉంది కదా - సమయం, సంకల్పాలు, శ్వాస మరియు తనువు-మనసు-ధనము, వీటిని సఫలము చెయ్యండి, వ్యర్థంగా పోగొట్టుకోకండి, అలాగే అవసరమైన సమయంలో పనికొస్తాయిలే అని సంభాళించి పెట్టుకోకండి. సంకల్పాలను కూడా సఫలము చెయ్యండి. ఒక్కొక్క సంకల్పము - ఇది మీ ప్రాపర్టీ. ఏ విధంగా ధనము అనేది స్థూల ప్రాపర్టీనో, అలా సమయము, శ్వాస, సంకల్పాలు సూక్ష్మ ప్రాపర్టీ. ఒక్క సంకల్పము కూడా వ్యర్థంగా పోకూడదు, సఫలము అవ్వాలి. మనసా సేవ ద్వారానైనా, వాచా ద్వారానైనా, కర్మల ద్వారానైనా - చెక్ చేసుకోండి, ఎంత సఫలము చేసుకున్నాను,

ఎంత జమ చేసుకున్నాను? అంతేకాక బాప్ దాదా ఈ సంవత్సరము ఈ విశేష వరదానాన్ని ఇస్తున్నారు - సఫలము చెయ్యండి మరియు పదమాల రెట్ల సఫలతను అనుభవము చెయ్యండి. ఈ ప్రత్యక్ష ఫలాన్ని సహజంగా ప్రాప్తి చేసుకోగలరు, కేవలము సత్యమైన హృదయము ద్వారా. సత్యమైన హృదయముపై భోళానాథుడైన తండ్రి చాలా సహజంగా రాజీ అవుతారు, అందుకే సఫలము చేసుకోండి. జ్ఞాన ధనాన్ని, శక్తుల ధనాన్ని, గుణాల ధనాన్ని ప్రతి సమయము సఫలము చెయ్యండి. సఫలము చెయ్యటము వస్తుందా లేక ప్రక్కన పెట్టడము లేక అలా జాగ్రత్తగా అట్టే పెట్టుకోవడము బాగా వస్తుందా? అలా ప్రక్కన పెట్టకండి, వాటిని ఉపయోగించండి. అంతా అకస్మాత్తుగా జరుగనున్నది, ఎవర్రెడీగా ఉండాలి అని మీరే అంటారు కదా, మరి అటువంటప్పుడు మీ వద్ద ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ సఫలము చేసుకోండి. అవి బాప్ దాదాకు ఏమీ వద్దు, మీ కొరకు జమ చేసుకోండి. బాప్ దాదా అయితే దాత, కానీ సఫలము చెయ్యటము అనగా జమ చేసుకోవటము ఎందుకంటే బాప్ దాదా సమయమనుసారంగా జమ ఖాతాను చూసారు, పిల్లలు ప్రతి ఒక్కరి జమ ఖాతా బాప్ దాదా వద్ద ఉంది. జమ ఖాతాలో ఏం చూసారు? చాలా మంది పిల్లలు ఏమనుకుంటారంటే లేక ఏమంటారంటే - మా వద్ద ఇది కూడా జమ అయ్యింది, అది కూడా జమ అయ్యింది, అలా జమ ఖాతాను పైకి చాలా వర్ణిస్తారు కానీ బాబా దగ్గర ఉన్న జమ ఖాతాలో ఎవరు ఎంతెంత చెప్పారో, ఎంతెంత ఉందని అనుకుంటున్నారో, దానికంటే చాలా తక్కువగా జమ అయ్యి ఉంది. ఎందుకని? ఎందుకంటే అదే మొదటి పాఠము ''నేను మరియు నాది అన్న భావము''. నేను చేసాను, ఇది నా సేవ, ఇది నా కార్యము. జమ చేసుకునే సమయంలో వారు, జమ చేసుకుంటున్నాను అని భావిస్తారు, కానీ అది ఆటోమేటిక్ గా జమ ఖాతా నుండి తొలగిపోయి వ్యర్థ ఖాతాలో జమ అవుతుంది. ఇది ఆటోమేటిక్ సూక్ష్మ మెషినరీ. బాబా చేయించారు, ఇది బాబా సేవ, నా సేవ కాదు. నేను చేసాను - కాదు. వర్ణన చేయకండి - నేను ఇది చేసాను, నేను ఇది చేస్తాను, నేను అది చేస్తాను... ఈ నేను-నేను అనేది ఉండకూడదు. బాబా-బాబా అని అన్నారంటే పదమాల రెట్లు జమ అవుతుంది. అలా కాకుండా నేను-నాది అని అన్నారంటే అది ట్రాన్స్ఫర్ అయ్యి వ్యర్థ ఖాతాలో జమ అయిపోతుంది. ఈ ఆటోమేటిక్ మెషినరీ చాలా వేగవంతమైనది, మీకు తెలియను కూడా తెలియదు. ఈ చెకింగ్ ను కూడా చాలా సత్యమైన హృదయంతో, నేను అనే భావన నుండి అతీతంగా ఉంటూ చెక్ చేసుకునేవారే చెయ్యగలరు. ఆది రత్నాలైన మీరు ఆదిలో, స్థాపనా సమయంలో వెలువడినప్పుడు, సేవలో వెలువడినప్పుడు, మీలో ఏ భావము ఉండేది? ఏ మాటలు వెలువడుతూ ఉండేవి? నేను అన్న భావన ఉండేదా? బాబా-బాబా అని అన్నారు, అందుకే బాబాకు వారసులు తయారయ్యారు, వారే ఈ రోజు సేవకు ఆద్యులుగా అయ్యారు, ఇది బాబా-బాబా అని అన్నదానికి ఋజువు.

ఇప్పుడు బాప్ దాదా వద్దకు వారస క్వాలిటీవారు చాలా తక్కువమంది వస్తున్నారు, ఎందుకని? బాబా మరియు నేను అనే భావన మిక్స్ అయిపోతుంది (కలిసిపోతుంది). అందుకే ఈ సంవత్సరము బాప్ దాదా పెద్ద మనసుతో ఈ వరదానాన్ని ఇస్తున్నారు - ఎంత జమ చేసుకోవాలనుకుంటే అంత చేసుకోండి, చేసుకోండి, చేసుకోండి. సఫలము చేసుకోండి, సఫలతా మూర్తులుగా అవ్వండి. అచ్ఛా.

ఇప్పుడు ఏ ఉత్సవాన్ని జరుపుకున్నారు? సిల్వర్ జూబ్లీ. సిల్వర్ జూబ్లీ వారు చేతులెత్తండి. ఎవరెవరి ఉత్సవం జరిగిందో వారు చేతులెత్తండి. డబుల్ ఉత్సవాన్ని జరిపారు. భారత్ వారిది కూడా, విదేశాలవారిది కూడా. మంచిది, ఈ ఉత్సవము జరుపుకోవటము అనగా మీకు మీరే పక్కా ప్రతిజ్ఞ అనే స్టాంపును వేసుకోవటము. ఉత్సవాన్ని జరుపుకున్నారు, బాప్ దాదాకు కూడా ఈ దృశ్యము మంచిగా అనిపిస్తుంది. అలాగే ఏ సంకల్పమైతే చేస్తారో, దానికి అల్మైటీ గవర్నమెంట్ యొక్క స్టాంప్ వేయండి, అది సదా అవినాశీగా, అచంచలంగా ఉండాలి. జరుపుకోవటము అనగా ప్రతిజ్ఞను నిలబెట్టుకోవటము. మరి ఇటువంటి దృఢమైన స్టాంపును వేసుకున్నారా? లేక బలహీనమైన స్టాంపును వేసుకున్నారా? దృఢమైనది వేసుకున్నారా? ఈ సిల్వర్ జూబ్లీ కుమారులు చేతులైతే బాగా ఊపుతున్నారు, పక్కాగా జరుపుకున్నారా? మంచిది. ఈ దృశ్యాన్ని మర్చిపోవద్దు. ఎప్పుడైనా ఏదైనా బలహీనత వస్తే, మీ ఈ ఉత్సవం ఫోటోను ఎదురుగా తెచ్చుకోండి. ప్రతి ఒక్కరికీ ఫోటో తీస్తారు కదా. ఆ ఫోటో అందరికీ అందుతుందా? కావున ఫోటోను ఊరికే తీయడం జరగదు, ఒక ఉద్దేశ్యంతో తీయడం జరుగుతుంది. ఫోటో ఎందుకు తీయడం జరుగుతుందంటే - అలాంటి-ఇలాంటి సమయము ఏదైనా వస్తే ఈ ఫోటోను ఎదురుగా పెట్టుకోండి, అంతేకానీ అవసరమైన సమయానికి కనీసం గుర్తు కూడా రానంతగా అలమారీలో లాక్ చేసి పెట్టుకోవటం కాదు. ఇది అన్నింటికన్నా పెద్ద కానుక, ఇది స్మృతిని కలిగించే గుర్తు. అచ్ఛా!

డబుల్ విదేశీయులు ఏ అద్భుతాన్ని చేస్తారు? డబుల్ విదేశీయులు ఎటువంటి అద్భుతాన్ని చేసి చూపించాలంటే

భారత్ కు మైక్ గా తయారయ్యే ఆత్మలకు సందేశాన్ని ఇవ్వండి, ఎందుకంటే భారత్ లో ఉన్న మైక్ ల యొక్క ప్రభావము కూడా ఉంటుంది కానీ విదేశీ మైక్ ల ప్రభావము డబుల్ ఉంటుంది. కనుక డబుల్ విదేశీయులు అటువంటి మైక్ లను తయారుచెయ్యాలి. చేస్తారా? రాబోయే సంవత్సరము మైక్ రావాలి. వారు వచ్చి కేవలం భాషణ చేసి వెళ్ళిపోవటం కాదు, సంబంధములో సమీపమైనవారిగా ఉండాలి. వారు జ్ఞాన-యోగాలలో రెగ్యులర్ గా లేనప్పటికీ ఈ విషయాన్ని మాత్రం అంగీకరించాలి - నిజంగా ఇది ఈశ్వరీయ కార్యమే మరియు జీవితాన్ని ఈ విధంగానే తయారుచేసుకోవాలి కానీ నాలో ధైర్యము తక్కువగా ఉంది. ఇలా ఉన్నా కూడా అభ్యంతరము లేదు ఎందుకంటే ఇతరుల కొరకు నిమిత్త మైక్ లుగా అవుతూ- అవుతూ స్వయము కూడా తప్పకుండా తయారైపోతారు. డైరెక్టుగా విద్యార్థులుగా అవ్వరు కానీ సేవా బలము ద్వారా ఇతరులకు నిమిత్తులుగా అవుతారు, ఆ ప్రభావముతో తయారైపోతారు. మరి డబుల్ విదేశీయులు విన్నారా? ఇందుకు ఏ దేశము నిమిత్తంగా అవుతుందో ఇప్పుడు చూస్తాము. ఏ దేశమైతే నిమిత్తంగా అవుతుందో, వారికి అవార్డు ఇస్తాము.

సర్వ నవయుగ విశ్వ అధికారులకు, నవ జీవితం ద్వారా విశ్వ పరివర్తక ఆత్మలకు, సదా సఫలం చేసుకోవటం ద్వారా సఫలతా మూర్తులుగా అయ్యే ఆత్మలకు, సదా తాము చేసిన ప్రతిజ్ఞలకు సాకార స్వరూపాన్ని ఇచ్చే అచంచల, అఖండ స్వరూప ఆత్మలకు, సదా ఉత్సవములో ఉంటూ, ఇతరులకు కూడా ఉత్సవము ద్వారా ఉత్సాహాన్ని కలిగించే ఆత్మలకు, కొత్త సంవత్సరమునకు మరియు కొత్త యుగ స్థాపనకు బాప్ దాదా యొక్క శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. అలాగే ధైర్యం పెట్టుకుని ధైర్యం ద్వారా ముందుకు వెళ్ళి బాబా నుండి సహాయం పొందే అటువంటి పిల్లలందరికీ బాప్ దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

(రాత్రి 12 గంటల తరువాత బాప్ దాదా పిల్లలందరికీ మళ్ళీ కొత్త సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు)

విశ్వములోని అన్ని మూలలలో ఉన్నవారికి, విశ్వములోని నలువైపులా విశేషంగా నవ జీవితంలో ఉండే, అందరికీ కొత్త సంవత్సరముతోపాటుగా కొత్త యుగానికి కూడా శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. బ్రాహ్మణ పిల్లలకైతే ప్రతి రోజు, ప్రతి క్షణమూ కొత్తదే. ఇప్పుడు పాత సంవత్సరానికి వీడ్కోలు మరియు కొత్త సంవత్సరానికి శుభాకాంక్షలు. ఇలా సదా ప్రతి క్షణము ఏ సంకల్పమునైతే చేస్తారో, ఏ కర్మనైతే చేస్తారో ఆ ప్రతి కర్మకు, సంకల్పమునకు అభినందనలు. సంపర్కములోకి ఎవరు వచ్చినా సరే వారు సదా అభినందనలు, అభినందనలు అన్న పాటనే పాడుతూ ఉండాలి. ఈ కొత్త సంవత్సరములో మీ అందరికీ ఎవరు కలిసినా, మీతో ఎవరు తోడుగా ఉన్నా, వారికి సదా సంతోషమనే దిల్ ఖుష్ మిఠాయిని తినిపిస్తూ ఉండండి మరియు సదా సంతోషంతో మనస్సుతో నాట్యం చేస్తూ ఉండండి మరియు సేవలో అందరికీ సంతోషమనే ఖజానాను పూర్తిగా నింపి పంచుతూ ఉండాలి. నలువైపులా ఉన్న పిల్లలకు కొత్త సంవత్సరముతోపాటు ఇటువంటి కొత్త జీవితానికి, కొత్త ఉల్లాస-ఉత్సాహాలకు శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. గుడ్ నైట్ మరియు గుడ్ మార్నింగ్. అచ్ఛా, ఓం శాంతి.

వరదానము:- దృఢ నిశ్చయము ఆధారంగా సదా విజయీగా అయ్యే బ్రహ్మాబాబా స్నేహీ భవ

ఎవరైతే దృఢ నిశ్చయాన్ని పెట్టుకుంటారో, వారి నిశ్చయానికి లభించే విజయము ఎప్పుడూ తప్పిపోదు. పంచ తత్వాలు లేక ఆత్మలు ఎంతగా ఎదిరించినా కానీ, వారు ఎదిరిస్తారు కానీ మీరు ఎడతెగని నిశ్చయము ఆధారంగా, ఇముడ్చుకునే శక్తితో ఆ ఎదిరించడాన్ని ఇముడ్చుకుంటారు. నిశ్చయములో ఎప్పుడూ అలజడి కలగదు. ఈ విధంగా అచలంగా ఉండే విజయీ పిల్లలే తండ్రికి స్నేహీలు. స్నేహీ పిల్లలు సదా బ్రహ్మాబాబా భుజాలలో ఇమిడి ఉంటారు.

స్లోగన్:- సర్వ ఖజానాల తాళం చెవిని ప్రాప్తి చేసుకోవాలనుకుంటే పరమాత్మ ప్రేమ యొక్క అనుభవజ్ఞులుగా అవ్వండి.

అవ్యక్త సైలెన్స్ ద్వారా డబుల్ లైట్ ఫరిశ్తా స్థితిని అనుభవము చెయ్యండి

ప్రతి విషయంలో, వృత్తిలో, దృష్టిలో, కర్మలో అతీతత్వము అనుభవమవ్వాలి. వీరు మాట్లాడుతున్నారు కానీ చాలా అతీతంగా, చాలా ప్రియంగా అనిపిస్తుంది అన్నట్లు అనిపించాలి. ఆత్మికముగా ప్రియంగా అనిపించాలి. నంబరువన్ అయిన బ్రహ్మా ఆత్మతోపాటు మీరందరూ కూడా ఫరిశ్తాలుగా అయ్యి పరంధామానికి వెళ్ళాలి, కనుక మనసు యొక్క

ఏకాగ్రతపై అటెన్షన్ పెట్టండి. ఆజ్ఞానుసారంగా మనసును నడిపించండి.